


# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

బుధవారం,
జూలై 9, 2025

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-




## ఎమర్జెన్సీని తలపించేలా రేవంత్ పాలన

### ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై కేటీఆర్ ఫైర్

రాష్ట్రంలో చంద్రబాబు చెప్పినట్టు కోవర్టు పాలన సాగిస్తున్నాడు

కాంగ్రెస్ అగ్రనేతలకు, బీజేపీ పెద్దలకు మూటలు మోస్తున్నాడని ఆరోపణ

ఆయనకు రచ్చ తప్ప చర్చ చేతకాదని తేలిపోయిందని ఎద్దేవా

ప్రెస్‌క్లబ్‌లో సీఎంకు ప్రత్యేక కుర్చీ వేసి వేచిచూసిన బీఆర్ఎస్ నేత

హైదరాబాద్: 'ఆనాటి రోజులు తెస్తామంటూ ఎన్నికల్లో పాటలు రాయించుకున్న కాంగ్రెస్ పార్టీ తిరిగి పాత దుర్దినాలను తీసుకొచ్చింది. ఇందిరమ్మ రాజ్యం పేరిట అక్రమ కేసులు, అణచివేతలు, నిర్బంధాలకు పాల్పడుతోంది. 50 ఏళ్ల క్రితం నాటి ఎమర్జెన్సీ రోజులను తలపించేలా పాలన సాగుతోంది. అరుపులు, గావు కేకలు, బూతులు మాట్లాడటం మినహా రేవంత్‌రెడ్డి రాష్ట్రానికి చేసిందేమీ లేదు. రాష్ట్ర రైతాంగానికి, యువతకు ఎవరేం చేశారో తేల్చుకుందాం రమ్మని సీఎం విసిరిన సవాలును స్వీకరించి వచ్చాను. నదుల బేసిన్‌లతో సహా ఏ అంశంపైనా రేవంత్‌కు బేసిక్ నాలెడ్జ్ లేదని

(మిగతా 2వ పేజీలో)

## యూరియా కోటా పెంచండి

**జేపీ నడ్డాకు సీఎం రేవంత్ వినతి**

యూరియా సరఫరాపై కేంద్రమంత్రి నడ్డాకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వినతి

యూరియా సకాలంలో సరఫరా కాకపోవడంతో ఇబ్బందులు

జూలై కోటా ఇప్పటివరకు 29 వేల టన్నులే సరఫరా అయ్యింది

కేంద్రమంత్రి పీయూష్ గోయల్‌తోనూ భేటీ



న్యూఢిల్లీ: దేశీయంగా ఉత్పత్తి అయిన యూరియా కోటా పెంచాలని కేంద్ర ఆరోగ్య, సంక్షేమ, రసాయనాల శాఖ మంత్రి జేపీ నడ్డాకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. తెలంగాణ అవసరాలకు కేటాయించిన యూరియాను సకాలంలో సరఫరా చేయాలని కోరారు. రెండురోజుల పర్యటనలో భాగంగా ఢిల్లీలో ఉన్న సీఎం.. మంగళవారం నడ్డాతో పాటు మరో కేంద్రమంత్రి పీయూష్ గోయల్‌తో వేర్వేరుగా వారి అధికారిక నివాసాల్లో భేటీ అయ్యారు. ఎంపీలు మల్లు రవి, చామల కిరణ్‌కుమార్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు (క్రీడలు) ఏపీ జితేందర్ రెడ్డి, ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి అజిత్‌రెడ్డి, కేంద్ర పథకాల సమన్వయ కార్యదర్శి గౌరవ్ ఉప్పల్, వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘు నందన్‌రావు ఆయన వెంట ఉన్నారు. కాగా యూరి యా, ఏరో-డిఫెన్స్ కారిడార్, వరంగల్ విమానాశ్రయా నికి ఆర్థిక సహాయం వంటి అంశాలపై ఇద్దరు మంత్రులతో వేర్వేరుగా సీఎం చర్చించారు.

### రైల్వే రేక్‌లు పెంచండి..

రాష్ట్రంలో ప్రాజెక్టులకు నీరు వచ్చి, సాగు పనులు జోరుగా సాగుతున్నందున యూరియా సరఫరాలో ఆటంకాలు తలెత్తకుండా చూడాలని కేంద్ర మంత్రి నడ్డాను రేవంత్ కోరారు. వర్షాకాలం సీజన్‌కు సంబంధించి ఏప్రిల్%-%జూన్ మాసాల మధ్య 5 లక్షల మెట్రిక్ టన్నులకు గాను కేవలం 3.07 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే సరఫరా చేశారని తెలిపారు. జూలైలో దేశీయంగా ఉత్పత్తి అయిన యూరియా 63 వేల టన్నులు, విదేశాల నుంచి దిగుమతి అయిన యూరియా 97 వేల మెట్రిక్ టన్నులు రాష్ట్రానికి సరఫరా చేయాల్సి ఉండగా.. కేవలం 29 వేల మెట్రిక్ టన్నుల యూరియా మాత్రమే సరఫరా చేయడం వలన రైతులు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. దేశీయంగా ఉత్పత్తి అవుతున్న

(మిగతా 2వ పేజీలో)

## హిడ్మా టార్గెట్‌గా ఆపరేషన్

మావోయిస్టు కీలక నేత సమీపానికి వెళ్లగలిగిన భద్రతా దళాలు

చివరి నిమిషంలో తప్పించుకున్న 'మోస్ట్ వాంటెడ్'?



భద్రాద్రి కొత్తగూడెం: మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు మడావి హిడ్మా అలియాస్ సంతోశ్ మ రోసారి వార్తల్లో నిలిచాడు. హిడ్మాను పట్టుకునేందుకు వేలాదిగా పోలీసు బలగాలు ఛత్తీస్‌గఢ్‌లోని ఇంద్రావతి నేషనల్ పార్క్‌ను 3 రోజులుగా గాలిస్తున్నాయి. అయితే భద్రతా దళాల కన్నుగప్పి ఆయన తప్పించుకున్నట్టు సమాచారం. మడావి హిడ్మాతోపాటు


(మిగతా 2వ పేజీలో)

## శ్రీశైలం ప్రాజెక్టు 4 గేట్లు ఎత్తి నీటి విడుదల

దిగువకు 1.94 లక్షల క్యూసెక్కుల వరద

సాగర్‌లో 171 టీఎంసీలకు చేరిన నిల్వలు

నిండుకుండలా మారిన శ్రీశైలం





## భద్రాద్రి ఈవోపై కబ్జాదారుల దాడి

సొమ్మసిల్లి పడిపోయిన అధికారి

భద్రాచలంలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలింపు

ఎపిలోని పురుషోత్తపట్నంలో ఘటన

ఆలయ భూములు కబ్జా చేస్తే పిడియాక్ట్

దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ హెచ్చరిక

ఖమ్మం : ఆక్రమణకు గురైన భద్రాచలంలోని శ్రీసీతారామచంద్ర స్వామి భూముల ను పరిశీలించేందుకు వెళ్ళిన భద్రాద్రి ఆలయ ఇఒర మాదేవిపై భూఅక్రమణదారులు దాడికి పాల్పడిన సం ఘటన మంగళ వారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, పురుషోత్తపట్నంలో

(మిగతా 2వ పేజీలో)

## హైదరాబాద్‌లో వరుస బాంబు బెదిరింపులు



హైదరాబాద్: పాతబస్తీలోని సిటీ సివిల్ కోర్టుకు బాంబు బెదిరింపు కలకలం రేపింది. కోర్టులో బాంబు పెట్టినట్టు అబీదా అబ్దుల్లా పేరుతో బెదిరింపు మెయిల్ వచ్చింది. దీంతో, పోలీసుల తనిఖీలు చేపట్టారు. మరోవైపు.. తాజాగా రాజ్‌భవన్‌కు కూడా బాంబు బెదిరింపు వచ్చినట్టు తెలుస్తోంది. వరుసు బాంబు బెదిరింపుల ఘటనల నేపథ్యంలో పోలీసులు అలర్ట్ అయ్యారు. వివరాల ప్రకారం.. సిటీ సివిల్ కోర్టుకు బాంబు పెట్టినట్టు అబీదా అబ్దుల్లా పేరుతో

(మిగతా 2వ పేజీలో)



## కృష్ణా, గోదావరి బేసిన్ జలాలపై చర్చకు ఎప్పుడైనా సిద్ధమే: భట్టి

## ఇది కేవలం ట్రైలర్ మాత్రమే: ఎమ్మెల్సీ కవిత







# సంస్థాన్ నారాయణపురంలో ఆగని భూ కబ్జాలు

## గ్రామ పంచాయతీ కార్యాలయానికి

# కూతవేటు దూరంలో సందు కబ్జా ?

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : సంస్థాన్ నారాయణపురం గ్రామంలో కబ్జాల జోరు ఎన్నో ఏళ్లుగా కొనసాగుతూనే ఉంది, కందకం భూముల్లో భవనాలు, వర్క్ షెడ్లు, వ్యాపార సముదాయాలు, మొన్నటికి మొన్న అంగడి భూమి కబ్జా జరిగితే గ్రామంలో ని నాయకులు అఖిలపక్షం కమిటీగా ఏర్పడి అనేక ఉద్యమాలు చేపట్టారు, ఆ నాయకులపై కేసులు కూడా పెట్టి నేటికీ వేధిస్తూనే ఉన్నారు, గ్రామంలో కబ్జాల కు అడ్డుకట్ట వేయాలని గ్రామ నాయకుల ఆధ్వర్యంలో అనేక సమావేశాలు జరిగిన, అయినా నేటికీ గ్రామంలో భూకబ్జాలు జరుగుతూనే ఉన్నాయి. విచిత్రం ఏమిటంటే గ్రామ ముఖ ద్వారాలు కనపడకుండా నిర్మాణాలు చేపడుతున్నారు, రోడ్డుపైనే ఇంటి అరుగుల నిర్మాణాలు చేపడుతున్నారు, సీసీ రోడ్లకు కూడా అవకాశం లేకుండా రోడ్డు మీదకు వచ్చి ఇల్లు కట్టడాలు, గ్రామంలో మునుగోడు చౌటుప్పల్ నారాయణపూర్ ప్రధాన రోడ్డులో కూడా వ్యాపార సముదాయాలు కోసం షెటర్లు వేసి వెహికల్ పార్కింగ్ కూడా అవకాశం లేకుండా నిర్మాణాలు చేపట్టడం ఎంత విడ్డూరం,ఇటు పలకనామ ప్యాలెస్, మదర్ సావు గుట్ట, కూడా పూర్తిగా కబ్జాకు గురైంది,ఈ కబ్జాలో సామాన్య ప్రజలే కాదు పాలిటిక్స్ లీడర్స్, గ్రామస్థాయి, మండల స్థాయి నాయకుల వరకు ప్రజా ప్రతినిధులు తో సహా నీతులు చెప్పే వారే.. ఏదో ఒక కబ్జాలో ఉన్నారు చెప్పాల్సిన అవసరమే లేదు.! అందరూ కబ్జాదారులే.! గ్రామంలో అఖిలపక్ష కమిటీతో పలు ఉద్యమాలు చేపట్టిన నాయకుల వల్ల గ్రామంలో కబ్జాలు ఆగుతాయని ప్రజలు భావించారు, కానీ గత 19 నెలలుగా గ్రామానికి సర్పంచ్ లేక, పాలకవర్గ సభ్యులు లేక గ్రామానికి ప్రజా ప్రతినిధులు లేక మళ్లీ గ్రామంలో కబ్జాల జోరు కొనసాగుతుంది,



**లక్షల రూపాయలు తీసుకొని కబ్జాలకు సహకరిస్తున్న ఆ నాయకుడు ఎవరు.?**

మన ఊరు తీరు ఇలా మారింది..! గ్రామపంచాయతీ రోడ్డు ఈ రోడ్డుపైకి ఇల్లు ఎందుకు నిర్మిస్తున్నావని అడిగినా..! ఈ సందు అందరిదీ నువ్వెందుకు కబ్జా చేస్తున్నావని అడిగినా..! రోడ్డుపైకి ఇంటి అరుగులు ఎందుకు కడుగుతున్నావని అడిగినా..! ఇది గ్రామ కంఠం భూమి ఇల్లెందుకు కడుతున్నావు అని అడిగిన..! ఈ భూమి నాది గ్రామపంచాయతీ పర్మిషన్ తీసుకున్నానని, పూర్తిగా అనుమతులు ఉన్నాయని సాక్షాదారాలతో సహా అనుమతుల పత్రాలను కబ్జాదారు చూపిస్తున్నారు.

**అధికారులకు డబ్బు ఆశ చూపి**

**కబ్జాలను ప్రోత్సహిస్తున్న ఆ నాయకులు ఎవరు?**

చరిత్ర కలిగిన సంస్థాన్ నారాయణపురం లో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచిగా , ఎంపీటీసీగా, పోటీ చేసే నాయకులు ఈ కబ్జాలను అరికట్టగలరా.! రేపు నిలబడే నాయకులకు కబ్జాలను అరికట్టే శక్తి ఉందా..! గ్రామ వైశాల్యం, గ్రామంలోని వాడలు, కందకం భూములు, అండర్ డ్రైనేజీ నోచుకోని కాలనీలు, వీధి దీపాలు లేని వీధులు, శిధిలావస్థలో ఉన్న ఆలయాలపై, అభివృద్ధి నోచుకోని గ్రంథాలయం, ప్రభుత్వ పాఠశాలల బలోపేతంకై, గ్రామంలోని మంచినీటి సౌకర్యం పై, అవగాహన ఉందా..! అన్నదమ్ముల భూమి తగాదాల్లో, భార్యాభర్తల మనస్పర్ధలో వస్తే నచ్చజెప్పి వయసు ఉందా. ! యువతకు ఉపాధి కల్పనలో, ఉద్యోగ అవకాశాల్లో వీరికి అవగాహన ఉందా..! గ్రామాన్ని అభివృద్ధి చేస్తారనే నమ్మకం వారి మీద వారికైనా ఉందా?! ఇవన్నీ గ్రామ ప్రజలు గమనించాలి... సర్పంచ్ ఎన్నికల్లో సరైన ఎన్నుకోవాలి.

**కబ్జాలను అరికట్టాల్సిన బాధ్యత యువతకు లేదా?**

గ్రామంలో కబ్జాలు జరగకుండా యువత అరికట్టాల్సిన బాధ్యత యువతకు లేదా? అన్న ప్రశ్న కూడా తలెత్తుతుంది. యువజన సంఘాల నాయకులు ఎందుకని గ్రామంలోని కందకాలు, ప్రభుత్వ స్థలాల కబ్జాలపై స్పందించడం లేదు. ఇప్పటికైనా యువత ముందుకు రావాల్సిన సమయం ఆసన్నమయింది. కబ్జాలను అరికట్టి గ్రామ అభివృద్ధికి యువత నడుం బిగించాలి..!

# సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలి

## ఐఎన్టియూసి పట్టణ అధ్యక్షులు వడ్లకొండ రంజిత్ గౌడ్




మందమర్రి జులై 8: వార్త మిర్రర్ ప్రతినిధి : కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ జాతీయ కార్మిక సంఘాలు ఇచ్చిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని ఐఎన్టియుసి పట్టణ అధ్యక్షులు వడ్లకొండ రంజిత్ గౌడ్ కోరారు. పట్టణంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను కాల రాసే విధంగా కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం నూతనంగా తీసుకువస్తున్న కార్మిక వ్యతిరేక చట్టాలకు నిరసనగా జాతీయ కార్మిక సంఘాలు, ప్రాంతీయ కార్మిక సంఘాల జేఏసీ ఇచ్చిన పిలుపు మేరకు సంఘటిత, అసంఘటిత కార్మికులందరూ సార్వత్రిక సమ్మె లో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. సమ్మె విజయవంతం చేసేందుకు ఐఎన్టియుసి ముందుండి పోరాడుతున్నదని స్పష్టం చేశారు. గత పదేళ్లుగా వార్షిక కార్మిక సమావేశాలు పెట్టకుండా కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తుందని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం మోడీ నాయకత్వంలో ఆకాశంలో నడిచే విమానాలను, సముద్రాలపై నడిచే నౌకలను, భూమిపై నడిచే రైళ్లను, భూగర్భ గనులను, ఎల్ఐసిని చివరికి అంతరిక్షాన్ని సైతం ప్రైవేటికరణ చేసి ఆదానీ అంబానీలకు ఈ దేశ సంపదను శ్రామికశక్తిని దోచిపెట్టడానికి కుట్ర చేస్తున్నదని, అందులో భాగంగానే 29 కార్మిక చట్టాలను నాలుగు కోడ్ లుగా మార్చి కార్మికులకు ఉద్యోగ భద్రత లేకుండా చేయడం కనీస వేతన చట్టాన్ని నీరుగార్చడమే నని అన్నారు. పనిగంటలను పెంచడం పిఎఫ్ ను కుదించడం, పని ప్రదేశాల్లో రక్షణ లేకుండా చేయడం తదితర అంశాలను జోడించి రూపొందించిన ఈ చట్టాల వలన కార్మిక సంఘాలు నిర్వీర్యమవ్వడమే కాకుండా సమ్మె చేసే హక్కును కూడా కార్మికులు కోల్పోతారని, దీంతో కార్మికుల జీవితాలు దుర్భలమవుతాయని,ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. దేశ వ్యాప్తంగా జరిగే సమ్మెను సంఘటితంగా అందరం పాల్గొని కార్మిక శక్తిని, ఐక్యతను చూపాలని కోరారు.

# సంతోషంగా ఉండాలంటే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచండి

## మున్సిపల్ కమిషనర్ జి వెంకట్రాంరెడ్డి

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి జూలై 08 : చౌటుప్పల్ పురపాలక సంఘంలో 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా 12వ వార్డు,మున్సిపల్ కమిషనర్ జి వెంకట్రాంరెడ్డి డోర్ టు డోర్ అవేర్నెస్, హోమ్ కంపోస్టింగ్, చెత్తను తలగబెట్టవద్దని సూచన చేయడం, ప్లాస్టిక్కు వాడకూడదని వార్డు ప్రజలకు వివరించడం జరిగింది.స్వచ్ఛ ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇంచార్జి సానిటరీ ఇన్స్పెక్టర్, హనుమాన్ ప్రసాద్, మెప్మా టిఎంసి కవిత , ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ రేణు కుమార్, వార్డ్ ఆఫీసర్లు, ఆర్ పి, సిబ్బంది పాల్గొనడం జరిగింది. 1వ,2వ వార్డులలోఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతిబిమున్సిపల్ కమిషనర్ వెంకట్ రామ్ రెడ్డి పర్యవేక్షణ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా ఇల్లు నిర్మాణం చేయాల్సినవారు తొందరగా ఇల్లు నిర్మాణం చేసుకోవాలని, ఆర్థికపరంగా ఏమైనా ఇబ్బందులు ఉంటే మహిళా సంఘాల ద్వారా లోన్ల అవకాశం ఇస్తారని,1వ,2వ వార్డు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల తో కలిసి మాట్లాడటం, వారికి తగిన సూచనలు చేస్తూ,ఇంటి నిర్మాణ పురోగతిని సంబంధిత వార్డ్ ఆఫీసర్ తో పర్యవేక్షించడం జరిగింది.ఇందిరమ్మ ఇళ్లపై సమీక్షా సమావేశం

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పురోగతిని వార్డ్ ఆఫీసర్లతో మున్సిపల్ కమిషనర్ వెంకట్ రామ్ రెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది.ఇట్టి సమీక్షలో ప్రతి వార్డ్ ఆఫీసర్ తో వార్డుల వారిగా పురోగతిని




కోరుతూ వారికి ఇచ్చిన ఇండ్లను పూర్తిచేయాలని తగు సూచనలు సలహాలు చేస్తూ నూరు శాతం నిర్మాణం పూర్తి చేయాలని ఆదేశించడం జరిగింది.ఈ సమీక్ష సమావేశంలో మేనేజర్ శ్రీధర్ రెడ్డి,సీనియర్ అసిస్టెంట్ రఘుపతి,వార్డుఆఫీసర్లు బిల్ కలెక్టర్లు పాల్గొనడం జరిగింది.

## లేబర్ కోడ్స్ లను వెంటనే రద్దు పరచాలని

# కార్మికులకు కనీస వేతనం అమలుపర్చాలి



వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి జులై 08 : భారత దేశ వ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మెలో పాల్గొనవలసిందిగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఒకటై కార్మికుల శ్రమను దోచుకునే విధంగా జీవోలను జారీ చేస్తూ కార్మికులు ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దుపరుస్తూ వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్స్ తీసుకువచ్చి కార్మికులను కార్పొరేట్ సంస్థలకు బానిసలను చేసే విధంగా మారుస్తూ కార్మికులను శ్రమదోపిడికి గురి చేసే విధంగా జీవోలు జారీ చేస్తూ కార్మికుల కనీస హక్కులను ప్రశ్నించ లేకుండా చేస్తున్న ఈ నాలుగు లేబర్ కోడ్స్ లను వెంటనే రద్దు పరచాలని కార్మికులకు కనీస వేతనం అమలు పరచాలని కార్మికుల కనీస హక్కులను కాపాడుకునే విధంగా చర్యలు తీసుకోవాలని కార్మికుల చట్టాలను యధావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేస్తూ రేపు జరగబోయే సార్వత్రిక సమ్మెకు మన బి ఆర్ టి యు యూనియన్ మరియు అనుబంధ సంఘాలు అందరు పూర్తిగా మద్దతు తెలిపాలని అన్ని సంఘాల కార్మిక నాయకులకు తెలియజేస్తున్నాను.యాదాద్రి భువనగిరి జిల్లా బుధవారం రోజున ఉదయం 10 గంటలకుగ భువనగిరి జిల్లా జడ్పీ ఆఫీస్ నుండి రైతు బజార్ వరకు ర్యాలీ నిర్వహించడం జరుగును కావున పాల్గొనవలసిందిగా..



## డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహన్ని ఆవిష్కరించిన జక్కిడి ప్రభాకర్ రెడ్డి

## ఘనంగా నివాళులు అర్పించిన ముద్దగౌని రామ్మోహన్‌గౌడ్

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి .... జూలై 8 ... ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి సందర్భంగా పిసిసి కార్యదర్శి జక్కిడి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎల్ బి నగర్ మన్సూరాబాద్ వైఎస్ఆర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహన్ని ఆవిష్కరించి ఘనంగా నివాళులు అర్పించిన పిసిసి కార్యదర్శి జక్కిడి ప్రభాకర్ రెడ్డి , పిసిసి మాజీ కార్యదర్శి ముద్దగౌని రామ్మోహన్ గౌడ్. ఈ కార్యక్రమంలో కర్మాన్ ఘాట్ హనుమాన్ దేవాలయం మాజీ చైర్ పర్సన్ ఈశ్వరమ్మ యాదవ్ హైదరాబాద్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బుడ్డ సత్యనారాయణ గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ డైరెక్టర్ పన్యాల జైపాల్ రెడ్డి , ఎల్ బి నగర్ మైనారిటీ నాయకులు యం డి జానిమియా కందికంటి శ్రీధర్ గౌడ్ మొకిల్ల వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## రేపు 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి జులై 08 : తెలంగాణ రాష్ట్రంలో పనిగంటల పరిమితిని 8 గంటల నుండి 10 గంటలకు పెంచుతూ జారీ చేసిన జిఓ నే%శీ% 282 ఉత్తర్వులను వెంటనే విరమించుకోవాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ ఇమ్రాన్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చనగోని గాలయ్య డిమాండ్ చేశారు.మంగళవారం రోజున సిపిఐ కార్యాలయంలో జరిగిన ఏఐటీయూసీ ముఖ్య నాయకుల సమావేశంలో ఇమ్రాన్ మాట్లాడుతూ బ్రిటిష్ కాలం నాటి నుండి పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం మార్చి 4 లేబర్ కోడ్ లను తీసుకువచ్చిందని. కార్మికుల శ్రమను కారు చౌకగా మరింత దోపిడీ చేసేందుకు రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం 8 నుండి 10 పని గంటలను పెంచి తీరని అన్యాయం చేసిందని విమర్శించారు. కార్మిక వర్గం 4 లేబర్ కోడ్ లకు వ్యతిరేకంగా పోరాడుతున్న సమయంలో కేంద్ర బిజెపి ప్రభుత్వ బాటలోనే రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం కూడా నడవడం కార్మికుల పట్ల కేంద్ర, రాష్ట్ర పాలకుల ఆలోచన ధోరణి తేటతెల్లమైందని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కార్మిక వ్యతిరేక ఉత్తర్వులను రద్దు చేయాలని లేకపోతే కార్మిక ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. రేపు 9న జరిగే సార్వత్రిక సమ్మెలో జిల్లాలోని కార్మికవర్గం పెద్దఎత్తున కదిలి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి పల్లె శేఖర్ రెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు పిల్లి శంకర్, మండల అధ్యక్షులు టంగుటూరి రాములు,సివిల్ సప్లైహమాలీ యూనియన్ అధ్యక్షులు పాపగళ్ల శంకరయ్య, ఆటో ట్రాలీ యూనియన్ అధ్యక్షులు బెండద రమేష్, శ్యామల రమేష్, సంగెం సురేష్, పరమేష్,లింగస్వామి,స్వామి,రమేష్ పాల్గొన్నారు.

## వైస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి వేడుకలో కాంగ్రెస్ శ్రేణులు



వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి .... జూలై 8 ... మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మందమాల్లమ్మ చౌ రస్తా లో దివంగత మాజీ ముఖ్య మంత్రిస్వర్గీయ డాక్టర్ వైస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్బంగా అ మహనీయునికి విగ్రహానికి పూల మాలలు వేసి ఘాణనివాళ్లు అర్పించిన టీపీసీసీ తెలంగాణ రాష్ట్ర ప్రచార కమిటీ సభ్యులు సామి డి గోపాల్ రెడ్డి ఈ కార్యక్రమం లొ కాంటెస్టెడ్ కార్పొరేటర్ సామా భూపాల్ రెడ్డి, తెలం గాణరాష్ట్ర యూత్ కాంగ్రెస్ సెక్రటరీ సామిడి చరణ్ రెడ్డి, గుమ్మల్ల, రవీందర్ రెడ్డి అరుణ, అలె శ్రీనివాస్, మహిళా విభాగం బి బ్లాక్ అధ్యక్షులు, భవనం పద్మారెడ్డి మహిళా విభాగం మహేశ్వరం నియోజకవర్గం జనరల్ సెక్రటరీ సుగుణమ్మ, మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మహిళా విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ రేణుక, చారి,రవీందర్, తదితరులు పాల్గొన్నారు



## కుషాయిగూడ పి హెచ్ సీ లో క్యాన్సర్ స్క్రీనింగ్ మిషన్ ప్రారంభం

కాప్రా,వార్త మిర్రర్,జూలై 08:ఆరోగ్యం పట్ల ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మల్కాజ్గిరి ఎంపీ రాజేందర్ అన్నారు.మంగళవారం కుషాయిగూడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (జమ్మిగడ్డ)లో మహిళల రొమ్ము,గర్భాశయ క్యాన్సర్ స్క్రీనింగ్ మిషన్ ను మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్,ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,డాక్టర్ ఏఎస్ రావునగర్ డివిజన్ కార్పొరేటర్ సింగిరెడ్డి శిరీష సోమశేఖర్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు.మహిత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ (ఐఓసి) పి హెచ్ సీకి స్క్రీనింగ్ మిషన్ ను అందజేసారు.మాజీ ఎమ్మెల్యేలు ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్,బేతి సుభాష్ రెడ్డి,మాజీ ఎమ్మెల్సీ కాటేపల్లి జనార్దన్ రెడ్డి,ఎంపీసీ చైర్మన్ తాడూరు శ్రీనివాస్, ఐఓఎల్ స్టేట్ హెడ్, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పియూష్ మిట్టల్,నేషనల్ బయోడైవర్శిటీ అథారిటీ జాతీయ సభ్యులు మంకెనా శ్రీనివాస్ రెడ్డి,మహిత డైరెక్టర్ పి.రమేష్ శేఖర్ రెడ్డి,పి హెచ్ సీ ఇంచార్జీ డాక్టర్ రమాదేవి తదితరులు పాల్గొన్నారు.మహిళలకు ప్రాథమిక స్థాయిలో ఉన్న బ్రెస్ట్ క్యాన్సర్ ను గుర్తించే మిషన్ ను అంద జేయడం వల్ల మహిళలకు ఎంతో ఉపయోగకరంగా ఉందని జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ శోభ,పి హెచ్ సీ ఇంచార్జీ డాక్టర్ రమాదేవి తెలిపారు.ఈ కార్యక్రమంలో మహిళ మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు మేకల శిల్పారెడ్డి,కనుకుల రజనీకాంత్ రెడ్డి,షేక్ అబ్దుల్ రహీం,చల్లా ప్రభాకర్,సంపత్ రావు,కాసం మహిపాల్ రెడ్డి,సాహెబ్,తాళ్ల ఆనంద్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## అన్నపూర్ణేశ్వరి ఆశ్రమాన్ని సందర్శించిన శివరామ దీక్షితులు పరంపర గురు పీఠం స్వామీజీలు

సంస్థాన్ నారాయణపూర్ జూలై08:( వార్త మిర్రర్) నారాయణపూర్ మండల కేంద్రంలోని అన్నపూర్ణేశ్వరి ఆశ్రమాన్ని సందర్శించిన శ్రీమత్ రామడుగు శివరామ దీక్షిత అచలగురు సాంప్రదాయకులు సందర్శించి అన్నపూర్ణేశ్వరి ఆశ్రమంలో భజన కీర్తనలు శివరామ దీక్షితుల చరిత్ర ప్రసంగించినారు గుడి గుట్ట వేణుగోపాలస్వామినీ దర్శించుకున్నారు దయా నంద నాగుల వెంకటేశం, అఖిలభారత అధ్యక్షులు సచ్చితానంద మద్దుల వెంకటరెడ్డి, తెలం గాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు సమరసానంద తిరుపతయ్య,అఖిలభారత కార్యదర్శి దయానంద రాములు యాదవ్,చెదురుపల్లి కృష్ణ కరుణానంద, చైతన్యానంద రహిత జెల్ల యాదగిరి ,దయానంద రాజేశ్వర్, దాసానంద బాలస్వామి, అచలానంద కనపర్తి బ్రహ్మాచారి, ఈయొక్క కార్యక్రమంలో భక్తులు తదితరులు పాల్గొన్నారు



## మిత్రుని కుటుంబానికి అండగా స్నేహితులు

సంస్థాన్ నారాయణపురం,జులై08:( వార్త మిర్రర్ )

యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపూర మండల చిమిర్యాల గ్రామానికి చెందిన ఆరుట్ల వెంకటేష్ యాదవ్ ఇటీవల అకాల మరణ చెందారు.ఈ నేపథ్యంలో అండగా మేము ఉన్నాముఅనిఆయన మిత్రులు 1997-98 ఎస్ఎస్సి,బ్యాచ్ మిత్రులు 70,000/%-%వేల రూపాయలు ఆర్థిక సాయంగా కుటుంబానికి అందజేశారు. కార్యక్రమంలో1997-98 ఎస్ ఎస్ సి బ్యాచ్ మిత్రబృందం పాల్గొన్నారు.



## ఎమ్మార్పీకే ఎరువులు అమ్మాలి లిఫర్టిలైజర్ షాపులను తనిఖీ చేసిన డిఏఓ

మిర్యాలగూడ జూలై 8:- (వార్త మిర్రర్)

కాంప్లెక్ ఎరువు, యూరియాలను ఎమ్మార్పీ ధరకే అమ్మాలని, అధిక ధరలకు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని, లైసెన్స్ రద్దు చేస్తామని జిల్లా వ్యవసాయాధికారి పి.శ్రవణ్కుమార్ హెచ్చరించారు. మంగళవారం ఆయన పట్టణంలోని పలు ఫర్టిలైజర్ దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ఎమ్మార్పీ ధరలకే యూరియాను విక్రయించాలని, అధికంగా అమ్మితే లైసెన్స్ను రద్దు చేస్తామని హెచ్చరించారు. రవాణా చార్జీల బారం పడుతుందని యూరియా విక్రయించకుండా ఉండకూడదని, నిబంధనల ప్రకారం అమ్మకాలు చేపట్టాలని సూచించారు. ముఖ్యంగా ద్రవ రూపంలో ఉన్న నానో యూరియా, డీఏపీలను రైతులు ఎక్కువగా వాడుకునే విధంగా అవగాహనకల్పించాలన్నారు. ప్రస్తుత వానకాలం సీజన్లో 70 వేల మెట్రిక్ టన్నుల యూరియా అవసరముండగా ఇప్పటివరకు 8,000 మెట్రిక్ టన్నుల యూరియా రైతులు కొనుగోలు చేసినట్లు చెప్పారు. మంగళవారం నాటికి 22 వేల మెట్రిక్ టన్నుల యూరియా సహకార సంఘాల, డీలర్ల, ఎన్డిసిఎంఎస్ వద్ద అందుబాటులో ఉందని, పదివేల వరకు మార్క్ఫెడ్ గోదాంలో నిల్వ ఉందని చెప్పారు. వెయ్యి టన్నుల యూరియా కంపెనీల వద్ద నిల్వ చేసుకున్నారని, ప్రతిరోజు మానిటరింగ్ చేస్తున్నామని జిల్లాలో యూరియా కొరత లేకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నామని చెప్పారు. ఆయన వెంట ఇన్చార్జి ఏడీఏ డి.సైదానాయక్, ఫర్టిలైజర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు జవహర్బాబు ఉన్నారు.

# జూలై 9 సార్వత్రిక సమ్మెకు ప్రజా సంఘాల మద్దతు

### పట్టణంలో పలుచోట్ల నిరసనలు...




నల్గొండ జిల్లా వార్త మిర్రర్ ప్రతినిధి...కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక రైతు ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా జులై 9న జరుగు సార్వత్రిక సమ్మెకు ప్రజాసంఘాల పోరాట కమిటీ సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి అన్నారు. మంగళవారం తెలంగాణ ప్రజాసంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో నల్గొండ పట్టణంలో కతాల గూడెం, భాస్కర్ టాకీస్ అడ్డా, వలస కార్మికుల అడ్డా, రామగిరి, ప్రభుత్వ హాస్పిటల్ చౌరస్తా, మహిళా ప్రాంగణం, శివాజీ నగర్, మర్రిగూడెం, పద్మ నగర్, పెద్ద బండ తదితర ప్రాంతాలలో ప్లే కార్డులతో సమ్మెకు సంఘీభావం ప్రకటించారు ఈ సందర్భంగా సిఐటియు ,ఐద్వా ,వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘం, డివైఎఫ్ఐ, కెవిపిఎస్, ఆవాజ్ సంఘాల నాయకులు ఎండి సలీం, దండంపల్లి సత్తయ్య, తుమ్మల పద్మ ,కుంభం కృష్ణారెడ్డి, దండంపల్లి సరోజ, గాదె నరసింహ, గుండాల నరేష్, ఎస్.కె మహబూబ్ అలీ లు మాట్లాడుతూ కార్మికులు పోరాడి సాధించుకున్న చట్టాలను రద్దు చేస్తూ తెచ్చిన నాలుగు లేబర్ కోడులను వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. రైతాంగానికి కనీసం మద్దతు ధర చట్టం చేయాలని, ఉపాధి హామీ పథకానికి నిధులు పెంచి పట్టణ ప్రాంతాలకు విస్తరింప చేయాలని, సంవత్సరానికి 200 రోజుల పని దినాలు, రోజు కూలి 600 రూపాయలు నిర్ణయించాలని డిమాండ్ చేశారు. పలుచోట్ల జరిగిన ఈ కార్యక్రమంలో సిఐటియు టౌన్ కన్వీనర్ అవుట రవీందర్, రైతు సంఘం పట్టణ అధ్యక్షులు పిన్నపురెడ్డి మధుసూదన్ రెడ్డి, పట్టణ కార్యదర్శి భూతం అరుణ, తెలంగాణ ప్రజా సంఘాల పోరాట వేదిక నాయకులు అద్దంకి నరసింహ, పాక లింగయ్య, ఊటుకూరు మధుసూదన్ రెడ్డి, గంజి నాగరాజు, కుంభం లక్ష్మమ్మ, సర్దార్ అలీ, పనస చంద్రయ్య, పల్లె నగేష్ ,కత్తుల యాదయ్య, కడారి నరసింహ, రాజు, భద్రయ్య ,శ్రీవాణి, సాగర్ల మల్లయ్య ,పాల్గొన్నారు.

# ఘనంగా ముత్యాల హరి కిషన్ సగర 75వ పుట్టినరోజు వేడుకలు

### శారద విద్యానికేతన్ అనాథ శరణాలయంలోఅన్నదాన కార్యక్రమం

### జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన గ్రేటర్ హైదరాబాద్ సగర సంఘం నాయకులు



హైదరాబాద్ వార్త మిర్రర్ ప్రతినిధి : తెలంగాణ రాష్ట్ర సగర సంఘం గౌరవ అధ్యక్షులు ముత్యాల హరికిషన్ సగర 75వ పుట్టినరోజు వేడుకలను అంగరంగ వైభవంగా జరిగాయి, తెలంగాణ సగర సంగం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర ఆధ్వర్యంలో చందానగర్ పాపిరెడ్డి కాలనీలోని శారద విద్యానికేతన్ అనాథ శరణాలయంలో ముత్యాల హరి కిషన్ సగర పుట్టినరోజు వేడుకల్ని ఘనంగా నిర్వహించారు విద్యార్థులతో కేక్ కట్ చేయించి పనులు పంపిణీ చేశారు అనాథ ఆశ్రయం లోని 20070 మంది అనాథ పిల్లలకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు, ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు జడల ఆంజనేయులు సగర, రాష్ట్ర కార్యనిర్వాహన కార్యదర్శి బంగారు ఆంజనేయులు సగర, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు జడల రవి సగర, ప్రధాన కార్యదర్శి ఆవుల వెంకట రాములు సగర, రాష్ట్ర సోషల్ మీడియా ఇన్చార్జి నిర్ల కంటి నరేందర్ సాగర్, గుంటి వినోద్ సగర, దిండి సాయిబాబా సగర తదితరులు పాల్గొన్నారు, ముత్యాల హరికిషన్ సగర నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి కేక్ కట్ చేయించి, పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు తెలంగాణ రాష్ట్ర సగర సంఘం అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర, ప్రధాన కార్యదర్శి గౌరెక్క సత్యం సగర, కోశాధికారి కుమారస్వామి సగర మల్కాజిగిరి సంఘం నాయకులు చందు సగర, అడ్డగుట్ట డివిజన్ ప్రెసిడెంట్ గంట రాజు సాగర్, మల్లెల కృష్ణా సాగర్, నారాయణ సగర తదితర నాయకులు జన్మదిన వేడుకల్లో పాల్గొన్నారు

# సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

## 10 గంటల పని విధానాన్ని ఉపసంహరించుకోవాలి : మాజీ ఎమ్మెల్యే రంగారెడ్డి



మిర్యాలగూడ , జూలై 8:- (వార్త మిర్రర్) కార్మిక కర్షక రైతన్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈ నెల 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక సిపిఎం కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 11 సంవత్సరాలు దాటిందని అనేక ప్రజా వ్యతిరేక విధానాలను అమలు చేసి ప్రజలపై భారాలు మోపుతున్నాడని ఆరోపించారు. గత ప్రభుత్వాలకు తీసిపోనీ విధంగా ఈ ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని విస్మరిస్తూ ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని విమర్శించారు. కార్మిక హక్కులను కాలరాసేందుకు కేంద్ర ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను రద్దుచేసి కొత్తగా నాలుగు లేబర్ కోడ్లను అమలు చేస్తుందని విమర్శించారు. కొత్త చట్టాల వల్ల కార్మికులకు తీరని అన్యాయం జరుగుతుందన్నారు. ఈ చట్టాలు ఇప్పటికే బీజేపీ పాలిత రాష్ట్రాల్లో అమలవుతుందని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాలలో కొత్త చట్టాలు అమలు చేసేందుకు చూడడం సరైనది కాదన్నారు. మోడీ చట్టాలకు వ్యతిరేకంగా పోరాటాలు చేస్తున్నామని ఒకపక్క చెపుతూనే మరొక తెలంగాణలో 10 విధానాన్ని అమలు చేయాలని సీఎం రేవంత్రెడ్డి చెప్పడం విడ్డూరంగా ఉందనీ తక్షణమే ఆలోచనలను ఉపసంహరించు కోవాలని డిమాండ్ చేశారు. కొత్త చట్టాల రద్దు కోసం నేడు జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మికులు, కర్షకులు, రైతులు, ఉద్యోగులు, ఉపాధి కూలీలు, సంఘటిత అసంఘటిత రంగ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలన్నారు. సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి ఎం.ర వినాయక్, నాయకులు బావాండ్ల పాండు, తిరుపతి రామ్మూర్తి, పి. సత్యనారాయణరావు, కోటి రెడ్డి, పిల్లుట్ల సైదులు చౌగాని వెంకన్న పాల్గొన్నారు.



## దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో అంగన్వాడీ టీచర్స్

మిర్యాలగూడ జూలై 8:- (వార్త మిర్రర్) దేశవ్యాప్తంగా వివిధ కార్మిక సంఘాలు, అంగన్వాడి టీచర్స్ హెల్పర్స్ డిమాండ్ల సాధన, సమస్యల పరిష్కారానికి, 4 లేబర్ కోడ్ల రద్దు కోరుతూ ఈ నెల 9న జరిగే సార్వత్రిక సమ్మెలో అంగన్వాడి టీచర్స్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) పాల్గొంటున్నదని, విజయవంతం చేయాలని అంగన్వాడీ యూనియన్ జిల్లా కార్యదర్శి బొందు పార్వతి, స్వరాజ్యం జిల్లా కమిటీ సభ్యురాలు రషిద, గాయం ప్రమీల, ఇంద్రపల్లి సైదమ్మ, డివిజన్ కార్యదర్శి తుడి అరుణ, ప్రమీల, రాధాబాయి, లక్ష్మిలు మంగళవారం మాట్లాడుతూ అంగన్వాడీలను కార్మిక చట్టం పరిధిలోకి తీసుకురావాలని, టీచర్లు, హెల్పర్లను రెగ్యులర్ చేయాలని, కనీస వేతనం టీచర్లకు రూ.32,000, హెల్పర్లకు రూ.26,000లు ఇవ్వాలని, 45, 46వ ఐఎల్సి ప్రకారం ఇఎస్ఐ, ఇపిఎఫ్ సౌకర్యాలు కల్పించాలి, నూతన జాతీయ విద్యా విధానాన్ని ఉపసంహరించుకోవాలని, ఐసిడిఎస్ ను రద్దు చేసే ఆలోచన విరమించాలని, ప్రైవేటీకరణ ఆలోచన విరమించాలని, ఐసిడిఎస్ లబ్ధిదారులకు సంక్షేమ పథకాలను కొనసాగించాలని సమ్మెలో పాల్గొంటున్నట్టు తెలిపారు.



## వర్షాకాలంలో అంటు వ్యాధులు ప్రబలకుండా పారిశుద్ధ్య సిబ్బంది తగు జాగ్రత్తలు తీసుకోవాలి: మున్సిపల్ కమిషనర్ జి శ్రీనివాస్

మిర్యాలగూడ జూలై 8:- (వార్త మిర్రర్) వర్షాకాలం సందర్భంగా పట్టణ పరిశుభ్రతకు అంటు వ్యాధులు ప్రబలకుండా పారిశుధ్య సిబ్బంది జాగ్రత్తలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ జి.శ్రీనివాస్ కోరారు. మంగళవారం స్థానిక మునిసిపల్ మీటింగ్ హాలులో పారిశుద్ధ్య, వాటర్ వర్క్, వైద్యారోగ్య శాఖ సిబ్బంది, ఆశా వర్కర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి శుక్రవారం డ్రై డే పాటించాలని ప్రజలకు వివరించాలని ఆయన కోరారు. పరిసరాల్లో మురుగు నీటి నిల్వలు ఉంటే దోమలు పెరిగే అవకాశాలు ఉన్నాయని, డెంగ్యూ, మలేరియా జ్వరాలు వ్యాపించే అవకాశాలుంటాన్నారు. మురుగు నీరు నిల్వ లేకుండా చూడాలని ఆయన కోరారు. వర్షాకాలం అంటు వ్యాధులు ప్రబలే అవకాశాలుంటాయి అప్రమత్తంగా ఉండాలని వైద్యారోగ్య సిబ్బంది, ఆశా వర్కర్లను స్థానిక డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ కేసా రవి కోరారు. ఎవరైనా జ్వరాల బారిన పడితే తమకు, మునిసిపల్ అధికారులకు తెలపాలని కోరారు. సమావేశంలో డిఇఇ బి.వెంకన్న, అర్బన్ పిహెచ్సి డాక్టర్లు నిపుణ్, జానకిరాములు, మేనేజర్ రెవిన్యూ ఆఫీసర్ జి.జ్ఞానేశ్వరి, శానిటరీ ఇన్స్పెక్టర్ వెంకటరమణ, పర్యావరణ ఇంజనీర్ శ్వేతలున్నారు.

## భౌతిక శాస్త్రంలో డాక్టర్ సి.కళ్యాణికి పీ.హెచ్.డి



శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : హైదరాబాద్ లోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, భౌతిక శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థిని సి. కళ్యాణి డాక్టరేట్ కు అర్హత సాధించారు. అల్యూమినియం, మాంగనీస్ డోప్డ్ జింక్ ఆక్సైడ్ నానోపార్టికల్స్ యొక్క నిర్మాణ, విద్యుద్వాహక, విద్యుత్, ఆప్టికల్ లక్షణాలపై ఆమె అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు.ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ భౌతిక శాస్త్ర విభాగం అసోసియేట్ ప్రొఫెసర్లు డాక్టర్ ఐ.వీ.సుబ్బారెడ్డి, డాక్టర్ మిస్సక్ స్వరూప్ రాజ్ మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. కో-ప్రెసిపిటేషన్ టెక్నిక్ ఉపయోగించి స్వచ్ఛమైన, డోప్డ్ జింక్ ఆక్సైడ్ నానోపార్టికల్స్ ను సంశ్లేషణ చేయడంపై ఆమె అధ్యయనం దృష్టి సారించిందన్నారు. అల్యూమినియం, మాంగనీసుతో డోప్డ్ జింక్ ఆక్సైడ్ డోపింగ్ ద్వారా నిర్మాణ, విద్యుత్, డైఎలెక్ట్రిక్, ఆప్టికల్ లక్షణాలను గణనీయంగా ప్రభావితం చేసిందని పరిశోధన వెల్లడించినట్టు తెలిపారు. ఈ పరిశోధనలు ఆప్టోఎలక్ట్రానిక్స్, డైఎలెక్ట్రిక్ పరికరాలు, సెన్సార్లు, స్పింట్రోనిక్స్, ఉత్ప్రేరకం, బయోమెడికల్ టెక్నాలజీలలో సంభావ్య అనువర్తనాలను తెరుస్తాయని వివరించారు.డాక్టర్ కళ్యాణి సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రెజా, భౌతిక శాస్త్ర విభాగాధిపతి ప్రొఫెసర్ టి.విశ్వం, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది అభినందించినట్టు ఈ ప్రకటనలో పేర్కొన్నారు.




## రైతులకు జాతీయ ఆహార పథకం కింద కంది సంచల పంపిణీ

మిర్యాలగూడ జూలై 8:- (వార్త మిర్రర్) : మిర్యాలగూడ డివిజన్ పరిధిలోని అడవీదేవులపల్లి, దామరచర్ల, మాడుగులపల్లి మండల రైతులకు ఎన్ఎఫ్ఎస్ఎం స్కీం కింద చిరు సంచుల కంది రకాలు ఎల్ఆర్జి 52, పిఆర్జి 176, పిఆర్జిఎల్ఆర్ 105 రకాలను ఉచితంగా మంగళవారం ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ రైతులకు పంపిణీ చేశారు. ముందుగా మిర్యాలగూడ పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయం ఆవరణలోని రైతువేదికలో రైతు నేస్తం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు డి. స్కై ల్యాబ్ నాయక్, మలి కాంతారెడ్డి, ఇంచార్జి అసిస్టెంట్ డైరెక్టర్ ధీరావత్ సైదానాయక్, మాడ్గులపల్లి, వేములపల్లి, అడవిదేవులపల్లి మండల వ్యవసాయ అధికారులు శివరాం, ఋష్యేంద్రమణి, జి.సరిత, హార్టికల్చర్ ఆఫీసర్ నసీమా మెహ్రీన్, ఏఈవోలు సైదులు, పార్వతి, ప్రియాంక, నరేష్, లావణ్య, రమేష్ రెడ్డి, అఫ్రీన్, రైతులు పాల్గొన్నారు

# మనసురాబాద్ ఎక్స్ రోడ్ వైయస్సార్ చౌరస్తాలో ఘనంగా వైయస్ రాజశేఖర్‌రెడ్డి ఆవిష్కరణ

ఎల్బీనగర్, 8 జూలై : దివంగత మహానేత వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి సందర్భంగా వైయస్సార్ విగ్రహాన్ని ఆవిష్కరించి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం జిహెచ్ఎంసి మహిళా కార్మికులకు, పేద మహిళలకు చీరల పంపిణీ చేశారు.ఈ సందర్భంగా జక్కిడి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ సంక్షేమానికి కొత్త నిర్వచనం ఇచ్చి పేదవాడి జీవితానికి భరోసా ఇచ్చి వైయస్సార్ తెలుగు ప్రజల హృదయాల్లో చెరగని సంతకం అని అన్నారు. ఆయన హయంలో ప్రారంభమైన రాజీవ్ ఆరోగ్యశ్రీ, ఆరోగ్య బీమా, 104,108 మరియు వ్యవసాయానికి ఉచిత విద్యుత్,పావుల వడ్డీ రుణాలు వంట్టి అనేక సంక్షేమ పథకాలు తీసుకొచ్చి ప్రజా నాయకుడిగా ప్రజల మన్ననలు పొందిన మహానేత వైయస్సార్ అని కొనియాడారు.వైయస్సార్ ఆశయాల సాధనే లక్ష్యంగా ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతామని తెలిపారు. ఈ సందర్భంగా వైయస్సార్ తో జక్కిడి ప్రభాకర్ రెడ్డి కి ఉన్న అనుభూతిని కార్యకర్తలతో పంచుకున్నారు.అనంతరం ఎల్. బి నగర్ నియోజకవర్గం లో ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తకు తను అండగా అన్న గా ఉంటానని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు ఈశ్వరమ్మ యాదవ్ , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముద్దగౌని రామ్మోహన్ గౌడ్, మాజీ ఫ్లోర్ లీడర్ బద్దుల వెంకటేష్ యాదవ్, గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ డైరెక్టర్ పన్యాల జయపాల్ రెడ్డి, కర్మాన్ఘాట్ ఆంజనేయస్వామి ఆలయ డైరెక్టర్ జనంపల్లి విష్ణువర్ధన్ రెడ్డి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరమల రాం రెడ్డి,కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు మంజుల రెడ్డి, శేశిధర్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కళ్లెం నర్సింహా రెడ్డి, ఎర్రంబెల్లి సతీష్ రెడ్డి, రెడ్డి, మహేందర్, బొంగు వెంకటేష్ గౌడ్, కందికంటి శ్రీధర్ గౌడ్,కోలన్ సుధాకర్ గౌడ్, మొకిల్ల వెంకటరెడ్డి, మహిళా నాయకులు రాజేశ్వరి , రజిని రావు, వసంత , భాను,రాణి, రోజా రెడ్డి,లక్ష్మీ,



మమతా, రమణమ్మమరియు ఎస్సీ సెల్ నాయకులు గంట శ్రవణ్, బోడ రాజశేఖర్, బుంగ రాజు, ఎస్టి సెల్ నాయకులు గాంధీ నాయక్, చందు నాయక్, భద్రు నాయక్, ప్రకాష్ నాయక్, నగేష్,మైనారిటీ నాయకులు ఎండీ అక్రమ్, ఎండీ షరీఫ్, జానీ మియా, జానీ,జకీర్, సేవాదళ్ నాయకులు అజయ్, మరియు రాజశేఖర్ రెడ్డి,విఠల్ రెడ్డి, రాజశేఖర్, రఘుతి, వన్నడి శ్రీనివాస్, భాష గౌడ్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శివ మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్బీనగర్ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయ కమిటీ నూతన పాలక వర్గం ప్రమాణ స్వీకారం

## పాలకవర్గ సభ్యులుగా సీనియర్ కాంగ్రెస్ నాయకులు జాలే వెంకటరెడ్డి మధుయాష్కి గౌడ్ సమక్షంలో ప్రమాణ స్వీకారం

ఎల్బీనగర్, 8 జూలై : ఎల్బీనగర్ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయ నూతన పాలకవర్గం సభ్యులు ప్రమాణస్వీకారం చేశారు. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి పీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ పార్లమెంట్ సభ్యులు, ఎల్బీనగర్ కాంగ్రెస్ ఇన్చార్జి, రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్, మాజీ పార్లమెంట్ సభ్యులు సిరిసిల్ల రాజయ్యల సమక్షంలో మంగళవారం నాడు ఆలయ ప్రాంగణంలో ఆలయ కమిటీ నూతన పాలకవర్గం సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మన్సురాబాద్, నాగోల్ డివిజన్ కు చెందిన మధుయాస్కి గౌడ్ కి అత్యంత సన్నిహితులు జాలే వెంకట్ రెడ్డి ప్రసన్నాంజనేయ స్వామి ఆలయ కమిటీ సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా జాలే వెంకట్ రెడ్డి మాట్లాడుతూ తాను విద్యార్థి దశ నుండి కాంగ్రెస్ పార్టీలో క్రియాశీల కార్యకర్తగా పనిచేస్తూ పార్టీ ఎదుగుదలకు శాయశక్తుల కృషి చేశానని గుర్తు చేశారు. తనకు పదవి రావడానికి అన్ని విధాల సహకరించిన ఎల్బీనగర్ కాంగ్రెస్ ఇంచార్జి మధుయాస్కి గౌడ్ తో పాటు సీనియర్ కాంగ్రెస్ నాయకులకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రసన్నాంజనేయ స్వామి



ఆశీస్సులతో ఆలయ అభివృద్ధి కోసం తనవంతు కృషి చేస్తానని వెంకటరెడ్డి చెప్పారు. ఈ కార్యక్రమంలో లింగోజిగూడ డివిజన్ కార్పొరేటర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి, వనస్థలిపురం కార్పొరేటర్ రావుల వెంకటేశ్వర రెడ్డి, హైదరాబాద్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు అశోక్ గౌడ్, బుడ్డా సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి వ్యక్తిని ఓటరుగా నమోదు చేయాలి: సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్

మిర్యాలగూడ , జులై 8:- (వార్త మిర్రర్) అర్హులైన ప్రతి ఒక్కరిని ఓటరుగా నమోదు చేయాలని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం.నారాయణ్ అమిత్ అధికారులనుఆదేశించారు. మంగళవారం పట్టణంలోని స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయ కాన్ఫరెన్స్ హాల్లో మిర్యాలగూడ నియోజకవర్గం లోని పట్టణ, మండల పరిధిలోని ఓటర్ల నమోదు,మార్పులు చేర్పులు, బిఎల్ఓ యాప్ తదితర విషయాలపై బూత్ లెవెల్ ఆఫీసర్స్, బూత్ లెవెల్ సూపర్వైజర్స్ కు జాతీయ స్థాయి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్, ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్(ఇఆర్ఓ) అమిత్ నారాయణ్ మాట్లాడుతూ భారత రాజ్యాంగంలోని అధికరణ 324, 325, 326 ప్రకారము ఎన్నికల సంఘ నియమావళిని అనుసరించి జులై, జనవరి 2025 నాటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరిని ఓటరుగా నమోదు చేయాలన్నారు. అర్హత కలిగిన ఏ ఒక్కరిని ఓటరుగా నమోదు చేయకుండా ఉండడం అనేది రాజ్యాంగ విరుద్ధమని అందుకే జాతీయ స్థాయి శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేసి బిఎల్ఓలకు మాస్టర్ ట్రైనర్లచే శిక్షణ ఇప్పించడం జరుగుతుం దన్నారు. ప్రతి బిఎల్ఓ వారి బూత్ పరిధిలో ఉన్న అన్ని విషయాలపై సమగ్ర అవగాహన కలిగి ఉండి ఫామ్ 6, 7, 8లకు సంబంధించిన ఓటర్ల నమోదుపై అవగాహనతో క్షేత్రస్థాయిలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా తప్పులు లేని,



పరిపూర్ణ ఓటర్ల జాబితాను సిద్ధం చేయాలన్నారు. శిక్షణ కార్యక్రమంలో డిఎఓ, తహశీల్దార్ శ్రీనివాస్ శర్మ, ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్ ప్రవీణ్ కుమార్, జిల్లా స్థాయి మాస్టర్ ట్రైనర్స్ గుడిపాటి కోటయ్య, పోలెబోయిన జనార్ధన్, అంబటి శ్రీను, గోవర్ధన్ రెడ్డి, సైదిరెడ్డి, ఉస్మాన్, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు బి.సత్యనారాయణ, టి.రామకృష్ణ, ఎఎస్ఓ రవీందర్రెడ్డి సూపర్వైజర్లు అబ్బాస్, బుర్రా, బిఎల్వోలు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రజల హృదయాల్లో నిత్యం నిలిచే నేత వైఎస్సార్ జయంతి వేడుకలు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జులై 8 : జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని గాంధీ విగ్రహం వద్ద జన హృదయ నేత ప్రజా బంధు సర్గీయ వై ఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు కేసు కట్ చేసి ఒకరికి ఒక్కరు తినిపించుకున్నారు. ఇట్టి సందర్భంగా జిల్లా నాయకులు గోపి రాజారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ముఖ్యమంత్రి గా గతంలో వైఎస్ఆర్ చేప్పట్టిన సేవలు చాలా గొప్పవని, వృద్దులకు దివ్యాంగులకు పెన్షన్ తోపాటు రైతుల కోసం అనేక కార్యక్రమాలు చేపట్టి ఉచిత విద్యుత్, నీటి ప్రాజెక్ట్ లు, రాష్టాన్ని అబివృద్ధి పథం వైపు నడిపారని అయన మరణ అనంతరం అదే లక్ష్యంతో ప్రస్తుతం రేవంత్ రెడ్డి ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు, ఉచిత కరెంట్, సబ్సిడీ సిలెండర్ లాంటి కార్యక్రమాలు చేపట్టారని అన్నారు, కొయ్యడి మహిపాల్ రెడ్డి, తంగెళ్ల రమేష్ తలారి రాజేష్, గుజ్జులా మోహన్ రెడ్డి, దాసరి గంగాధర్ ఎండి షాకీర్, మహమ్మద్ ముస్తాక్ అహ్మద్,



తాటిముల రవి, సుంకరి భూమయ్య భుమాగౌడ్, పొన్నం శ్రీకాంత్ కిరణ్ రెడ్డి, శామీర్, కిరణ్, రాంకీ, శివకుమార్, సాగర్, రాకేష్ నాయక్, మురళి, నందునాయక్, గోపాల్, అశోక్, కటుకం సాయికుమార్, రమేష్, శివ, రవి, రాజీవ్, కె నరేష్, బి నవీన్ పాల్గొన్నారు.



## విద్యతోనే మంచి గుర్తింపు వస్తుంది: లయన్స్ క్లబ్ అధ్యక్షుడు కొత్తపల్లి రంజిత్

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జులై 8 : జగిత్యాల జిల్లా రాయికల్ మండలం ఇటిక్యాల్ మోడల్ స్కూల్ మరియు కాలేజీలో డిస్టిక్ 320జి లయన్స్ క్లబ్ ఏర్పాటు అయి పది సంవత్సరాలు అయిన సందర్భంగా డిస్ట్రిక్ట్ గవర్నర్ సింహారాజు కోదండ రాములు పిలుపు మేరకు సోమవారం రోజున దశాబ్ది ఉత్సవాలు పురస్కరించుకొని లయన్స్ క్లబ్ అధ్యక్షుడు కొత్తపెల్లి రంజిత్ కుమార్ న్యాయవాది ఆధ్వర్యంలో ట్రిబుల్ ఐటీ లో సీటు సాధించిన విద్యార్థినులకు ఘనంగా సన్మానించి మెమొంటో సత్కరించడం జరిగింది . మరియు ఇటిక్యాల్ ప్రాథమిక పాఠశాల లో సుమారు 50 మంది విద్యార్థిని, విద్యార్థులకు నోటుబుక్కులు మరియు పెన్నులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి బొడుగం అంజిరెడ్డి, ఆదిరెడ్డి, మండలోజు శ్రీనివాస్, కనపర్తి శ్రీనివాస్ మరియు విద్యాబోధన సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు పిల్లల యొక్క తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ సేవలు చిరస్మరణీయం:

కల్వకుర్తి జూలై 8 వార్త మిర్రర్ ప్రతినిధి:- కల్వకుర్తి మున్సిపాలిటీ మూడవ వార్డు, తిలక్ నగర్ లో నిరుపేద కుటుంబానికి చెందిన కప్ప అంజి అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు.ఈ విషయాన్ని కార్మిక సంఘం అధ్యక్షులు సూర్య ప్రకాష్ రావు ద్వారా తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ మృతుడి కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగింది. అధైర్య పడొద్దు అండగా నేనుంటానని భరోసాని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుడు దారమోని గణేష్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మధు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా శీతల భవాని మాత పూజోత్సవం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జులై 8 : జగిత్యాల జిల్లా రాయికల్ మండలం చింతలూరు లో బంజారాల ఆరాధ్య దైవమైన శీతల భవాని మాతను ఘనంగా పూజించుకున్నారు. ప్రతి ఏటా పెద్దపూసమ్ లో మంగళవారం గిరిజన బంజారా లు ఈ పండగను జరుపుకుంటారు. ఈ సందర్భంగా గిరిజనులు పాడి పశువులు బాగుండాలని, వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని, ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలతో ఉండాలని ఈ దేవుని కొలుచుకుంటారు. ఈ కార్యక్రమంలో ఏఐబిఎస్ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ రమేష్ నాయక్, ఉప సర్పంచ్ ప్రభాకర్, నాయకులు జాటోత్ బాబురావు నాయక్, రెడ్డి నాయక్, రాజు నాయక్, రామ్ లాల్, మోతిలాల్, రాజేశం, తిరుపతి, గంగాధర్, రమేష్, సుమన్, శేఖర్, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.



## ఐక్యత పౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి ఆపరేషన్‌లు

### కంటి సమస్యలను నిర్లక్ష్యం చేయొద్దు: సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి

కల్వకుర్తి జూలై 8 వార్త మిర్రర్ ప్రతినిధి:- కల్వకుర్తి పట్టణ కేంద్రంలోని సికెఆర్ ఫంక్షన్ హాల్ నందు ఐక్యత ఫౌండేషన్ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు,సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సహకారంతో శంకర నేత్రాలయ వారిచే ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిభిరం సేవలు నాల్గు రోజులుగా కొనసాగుతున్నాయి.మంగళవారం శిబిరాన్ని సందర్శించిన సుంకిరెడ్డి మాట్లాడుతూమనిషి శరీరంలో కళ్ళు చాలా ముఖ్యమైన అంశం అని, వాటిని నిర్లక్ష్యం చేయొద్దని, ఎలాంటి కంటి సమస్య ఉన్న పరిష్కారం దిశగా కంటి వైద్య శిభిరం సేవలు కొనసాగుతున్నాయని,గత నాలుగు రోజుల నుండి దాదాపు 3000 మందికి పైగా కంటి శిబిరాన్ని సందర్శిచారని, 2200 మందికి కంటి పరీక్షలు నిర్వహించండం జరిగిందని, వీరిలో 120 మందికి పైగా పేషెంట్లను కంటి శుక్లాల ఆపరేషన్లు ఎంపిక చేయడం వీరితో పాటు దాదాపు 1300 మందికిపైగా ఉచితంగాకంటి అద్దాలు పంపిణీ చేయడం జరిగిందని,ఆదివారం వరకు కొనసాగనున్న ఉచిత కంటి శిభిరం సేవలు అందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలోఐక్యత ఫౌండేషన్ సభ్యులు నరేందర్ గౌడ్,యూసఫ్ బాబా,గణేష్, యాదయ్య, రమేష్ నాయక్,శేఖర్, రాఘవేందర్, శ్రీపతి, శ్రీను, నాగిళ్ల శివ,కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణలో రాబోయేది బిజెపి ప్రభుత్వమే రాజు నేత

కల్వకుర్తి జూలై 8 వార్త మిర్రర్ ప్రతినిధి:- భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర నూతన అధ్యక్షులుగా నియమితులై ఈరోజు పదవి బాధ్యతలు చేపట్టిన ఎన్.రామచంద్ర రావుకి బీజేపీ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి ఓబిసి మోర్చా ఎనుగంటి రాజు నేత శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా రాజు నేత మాట్లాడుతూ రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ బలోపేతం కోసం నూతన అధ్యక్షులు కృషి చేస్తారని, అలాగే కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు నెరవేర్చే వరకు భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో భవిష్యత్తులో పోరాటాలు కొనసాగుతాయని తెలిపారు. భారతీయ జనతా పార్టీలో కార్యకర్తలకు మంచి భవిష్యత్తు ఉందని, తప్పకుండా 2028లో జరిగే ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం ఏర్పాటు అవుతుందని రాజునేత ఆశాభావం వ్యక్తం చేశారు. అంకితభావంతో, సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేసే ప్రతి కార్యకర్తకు బిజెపిలో మంచి అవకాశాలు తప్పకుండా వస్తాయి అనేందుకు రాంచందర్ రావుకి రాష్ట్ర అధ్యక్ష బాధ్యతలు ఇవ్వడమే ఉదాహరణ అని తెలిపారు. నాయకులు కార్యకర్తలు ఐకమత్యంగా, సమన్వయంతో, పాత కొత్త అనే తేడా లేకుండా పనిచేస్తే తప్పకుండా తెలంగాణ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం ఏర్పాటు అవుతుందని అందుకోసం అందరం కలిసి మెలిసి పనిచేయాలని కోరారు. సామాన్య కార్యకర్త స్థాయి నుంచి ఎన్నో పోరాటాలు చేసి ఎన్నో అక్రమ కేసులను ఎదుర్కొని ఏబీవీపీ, ఆర్ఎస్ఎస్ బిజెపిలో క్రమశిక్షణతో, సిద్ధాంతాలకు కట్టుబడి 40 సంవత్సరాల పాటు బిజెపి అభివృద్ధి కోసం పనిచేసిన రామచంద్ర రావు గారికి బిజెపి రాష్ట్ర అధ్యక్ష పదవి రావడం పట్ల ఆనందంగా ఉంది అని అన్నారు. రామచంద్ర రావుని సన్మానించిన కార్యక్రమంలో రాము, శ్రీనివాస్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



## పంచాయతీ కార్మిక సిబ్బంది కి తక్షణమే పెండింగ్ జీతాలు చెల్లించాలి

### ::: సీఐటీయూ జగిత్యాల జిల్లా కార్యదర్శి పులి మల్లేశం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జులై 8 : గ్రామ పంచాయతీ కార్మిక సిబ్బంది యొక్క వేతనాలు రాష్ట్ర ప్రభుత్వం ఏప్రిల్, మే , జూన్ , మూడు నెలలకు సంబంధించి బకాయి వేతనాలు ఆర్థిక శాఖ రూపాయలు 150 కోట్లు ఆర్థిక శాఖ పెండింగ్ వేతనాలు విడుదల చేసింది కావున గ్రామ పంచాయతీ ఖాతాల్లో ఈ నిధులు ( వేతనాలు ) రెండు మూడు రోజుల్లో జమ కాగానే ఈ వేతనాలు గ్రామ పంచాయతీ కార్మిక సిబ్బంది కి తక్షణమే అందించే విధంగా జిల్లా మరియు మండల పంచాయతీ అధికారులు ప్రత్యేక అధికారులు కార్యదర్శులు చొరవ తీసుకుని కార్మిక సిబ్బంది కి న్యాయం చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం మల్టీ పర్పస్ వర్కర్ విధానం రద్దు చేయాలని, జీవో నెంబర్ 51 నీ సవరించాలని, పాత పద్ధతిలోనే కేటగిరీల వారీగా విధులు నిర్వహించాలని, నిర్వహిస్తున్న వారికి వేతనాలు చెల్లించాలని, రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మ్యాన్ పేస్టు అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండు చేస్తున్నాం. ఈ రోజు జరుగుతున్న దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా నాలుగు లేబర్ కోడ్ లు రద్దు చేయాలని ఈ సమ్మెను జయప్రదం చేయాలని, ఈ కాంగ్రెస్ ప్రభుత్వం 282 జారీ చేసిన ఈ జీవోను తక్షణమే ఉపసంహరించుకోవాలీ అని తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సీఐటీయూ జగిత్యాల జిల్లా కార్యదర్శి పులి మల్లేశం ఒక ప్రకటన లో కోరారు.



## మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలు

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి జూలై 08 : చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని రాజీవ్ స్మారక భవనములో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రివర్యులు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది. రాజీవ్ స్మారక ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి ఎండి ఖయ్యూం చౌటుప్పల్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్ ఐ ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోయ రామచందర్ రాజీవ్ స్మారక ఆర్గనైజర్ నల్ల నరసింహ ఓ బి సి మున్సిపల్ అధ్యక్షులు ఆవుల యేసు యాదవ్,ఐ ఎన్ టి యు సి బ్లాక్ అధ్యక్షులు కంచర్లజంగయ్య,చౌటుప్పల్ మండల ప్రధాన కార్యదర్శి మహమ్మద్ చాంద్ పాషా, ఐ ఎన్ టి యుసి చౌటుప్పల్ మున్సిపల్ అధ్యక్షులు ముత్యాల గణేష్ కుమార్,ప్రభాకర్, బుచ్చి రాములు,ఆవుల అంజిబాబు,చిత్రపటానికి తదితరులు నివాళులు అర్పించడం జరిగినది

## బిఆర్ఎస్ పార్టీ అధినేత కెసిఆర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన .... మాజీ ఎమ్మెల్సీ కర్నే ప్రభాకర్

### రాష్ట్రంలోని పలు కీలక విషయాలపై అరగంటకు పైగా కర్నేతో చర్చలు



హైదరాబాద్ వార్త మిర్రర్ ప్రతినిధి హైదరాబాద్ నంది నగర్ లో మాజీ ముఖ్యమంత్రి బిఆర్ఎస్ పార్టీ అధినేత కే చంద్రశేఖర్ రావును తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన మాజీ ఎమ్మెల్సీ కర్నే ప్రభాకర్ ఈమధ్య సోమాజిగూడ యశోద ఆసుపత్రిలో వైద్య పరీక్షల నిమిత్తం ఆసుపత్రిలో చేరిన సందర్భంగా తన నివాసంలో కలిసిన మాజీ ఎమ్మెల్సీ కర్నే ప్రభాకర్ కెసిఆర్ పూర్తిగా ఆరోగ్యంగానే ఉన్నానని తెలిపి నాడు సమైక్య రాష్ట్రంలో జరిగిన అన్యాయాలను గుర్తు చేసుకుంటూ తెలంగాణ ఉద్యమాన్ని ప్రారంభించిన విషయాలను గుర్తు చేసుకుంటూ సాగిన జ్ఞాపకాల అనంతరం రాష్ట్ర రాజకీయాలపై అరగంటకు పైగా చర్చ జరిపారు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అనుసరించాల్సిన విషయాలపై రాష్ట్రంలోని పలు కీలక విషయాలు మాట్లాడినట్టు తెలుస్తుంది స్థానిక సంస్థల ఎన్నికల్లో కేసీఆర్ దిశానిర్దేశం చేసినట్లు పార్టీ వర్గాల ద్వారా తెలిసింది




## లాప్ టాప్ చోరీ కేసును ఛేదించిన పోలీసులు: ఎస్సై మాధవరెడ్డి

కల్వకుర్తి జూలై 8 వార్త మిర్రర్ ప్రతినిధి:- కల్వకుర్తి పట్టణానికి చెందిన సిమ్కో (కంప్యూటర్ ఇన్స్టిట్యూట్) యజమాని బల్వంత్ రెడ్డి లాప్ టాప్ చోరీ చేశారు. ఆయన పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేయగా కల్వకుర్తి పోలీస్ స్టేషన్ క్రైమ్ పార్టీ కానిస్టేబుల్స్ చిరంజీవి,నజీర్ లాప్ టాప్ ని వెతికి బల్వంత్ రెడ్డికి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి ఎస్సై మాధవ రెడ్డి, క్రైమ్ పార్టీ కానిస్టేబుల్స్ చిరంజీవి, నజీర్ ను అభినందించారు.



## నేతి కార్ సురేష్ లాల్ ఆధ్వర్యంలో ఘనంగా వై.ఎస్ జయంతి వేడుకలు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ జూలై 8... లాలాపేట్ చౌరస్తా మెయిన్ రోడ్డులో మాజీ సీఎం దివంగత డాక్టర్ వైఎస్ రాజశేకర్ రెడ్డి జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆర్టీఎం సభ్యుడు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నేతికారు సురేష్ లాల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో నాయకులు సాయి, మల్లేష్ యాదవ్, ఆటో శ్రీనివాస్, కాలేష, శేఖర్ అంకుల్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు వైయస్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన రాష్ట్ర అభివృద్ధికి చేసిన సేవలను కొనియాడారు.



## ఘనంగా హరికిషన్ సగర జన్మదిన వేడుకలు...

చందానగర్ వార్త మిర్రర్ : తెలంగాణ సగర సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షులు ముత్యాల హరికిషన్ సగర పుట్టినరోజు వేడుకలను శేరిలింగంపల్లి నియోజకవర్గం లో నీ చందానగర్, పాపిరెడ్డి కాలనీలోని శారద విద్యానికేతన్ అనాధ శరణలయంలో పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర కేక్ కటింగ్ చేయించి, పండ్లు పంపిణీ చేశారు. అనాధ ఆశ్రమంలోని అనాధ పిల్లలకు అన్నదానం చేయడం జరిగింది.పిల్లలతో కేక్ కటింగ్ చేపించి పిల్లలకు పండ్లు, భోజనం పెట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మోడల ఆంజనేయులు సగర, రాష్ట్ర కార్యనిర్వాహన కార్యదర్శి బంగారు ఆంజనేయలు సగర, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు మోడల రవి సగర, ప్రధాన కార్యదర్శి ఆవుల వెంకటరాములు సగర, రాష్ట్ర సోషల్ మీడియా ఇంచార్జ్ నార్లకంటి నరేందర్ సగర, గ్రేటర్ హైదరాబాద్ యువజన సగర సంఘం కార్యనిర్వాహన కార్యదర్శి గుంటి వినోద్ సగర, దిండి సాయి బాబు సగర హాజరయ్యారు.



## కార్మిక శాఖ మంత్రి వివేక్ ను కలిసిన రామిల్ల రాధిక

మందమర్రి జులై 8: వార్త మిర్రర్ ప్రతినిధి రాష్ట్ర కార్మిక గనుల శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి ని కాంగ్రెస్ పార్టీ జాయింట్ కన్వీనర్ నాగర్‌కర్నూల్ నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జ్ రామిల్ల రాధిక కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఇటీవల రాష్ట్ర మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన శ వివేక్ వెంకట స్వామి ని ఆయన నివాసంలో మంగళ వారం కలిసి అభినందించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తూ పార్టీ శ్రేణుల మధ్య ఐక్యతను అభివృద్ధి చేసుకుంటూ, ప్రజల సంక్షేమం దిశగా సమిష్టి కృషి చేద్దామని ఆమె కోరారు.

# లెవెల్ క్రాసింగ్‌ల వద్ద ప్రామాణిక భద్రతా నియమాలను ఖచ్చితంగా పాటించాలి: దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సందీప్ మాథుర్



సికింద్రాబాద్, వార్త మిర్రర్ జూలై 8... దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సందీప్ మాథుర్ అధికారులు, సిబ్బంది అన్ని లెవెల్ క్రాసింగ్ గేట్ల వద్ద ప్రామాణిక భద్రతా నియమాలను ఖచ్చితంగా పాటించాలని రైలు కార్యకలాపాలలో భద్రతను నిర్ధారించాలని సూచించారు. మంగళవారం సికింద్రాబాద్ లోని రైల్ నిలయంలో భద్రతపై వివరణాత్మక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అదనపు జనరల్ మేనేజర్ నీరజ్ అగ్రవాల్, వివిధ శాఖలకు చెందిన ప్రధానాధిపతులతోపాటు మొత్తం 6 డివిజన్లు అనగా సికింద్రాబాద్, హైదరాబాద్, విజయవాడ, గుంతకల్లు, గుంటూరు మరియు నాందేడ్ డివిజనల్ రైల్వేమేనేజర్లు (డి.ఆర్.ఏంలు) వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఈ పాల్గొన్నారు.సందీప్ మాథుర్ రైలు కార్యకలాపాల భద్రత గురించి నొక్కి చెబుతూ, రైలు కార్యకలాపాలలో కఠినమైన సమన్వయం మరియు రైళ్లను నడుపుతున్నప్పుడు అనుసరించాల్సిన అన్ని భద్రతా జాగ్రత్తలను గురించి నొక్కి చెప్పారు. జోన్‌లోని అన్ని లెవెల్ క్రాసింగ్ గేట్ల వద్ద క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించాలని మరియు ఖచ్చితంగా పాటించాల్సిన భద్రతా విధానాలపై సిబ్బందికి కౌన్సిల్ చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. నాన్-ఇంటర్‌లాకింగ్ లెవెల్ క్రాసింగ్ గేట్ల వద్ద (ఎల్. సి లు) ప్రమాదాలకు ఎక్కువగా అవకాశం ఉంటుందని , జోన్‌లోని అలాంటి ఎల్.సిలను గుర్తించి, సురక్షితమైన రైళ్ల నిర్వహణను నిర్ధారించడానికి మరియు రోడ్డు ట్రాఫిక్ భద్రతను నిర్ధారించడానికి తనిఖీలను ముమ్మరం చేయాలని ఆయన పేర్కొన్నారు. లోడింగ్‌ల అంశంపై చర్చిస్తూ, ప్రమాద సంఘటనలకు దారితీసే అవకాశమున్న అసమాన లోడింగ్‌ను నివారించడానికి సంబంధిత సిబ్బందిని అప్రమత్తం చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. లోడింగ్ చేసేటప్పుడు లోడింగ్ విధానంకు సంబంధించిన మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటించాల్సిన అవసరాన్ని పునరుద్ఘాటించాలని ఆయన అధికారులను ఆదేశించారు. చిన్నచిన్న సంఘటనలపై చర్చిస్తూ, సంఘటనకు గల కారణాలపై సరైన విశ్లేషణ చేయాలని, రైళ్ల సురక్షితమైన నిర్వహణ కోసం వ్యవస్థను సరిచేయాలని ఆయన పేర్కొన్నారు.జనరల్ మేనేజర్ ఇటీవల పశువులు రన్ ఓవర్ కేసుల గురించి చర్చిస్తూ, జోన్ వ్యాప్తంగా అలాంటి ప్రమాదాలకు చాలా అవకాశం ఉన్న ప్రాంతాలను గుర్తించి, ట్రాక్‌తో పాటు కంచె పనుల నిర్మాణానికి కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలని అధికారులను ఆదేశించారు. పశువుల బెడదపై ఆర్.పి.ఎఫ్ సిబ్బంది ద్వారా గ్రామస్తులకు అవగాహన కల్పించాలని కూడా ఆయన అధికారులను ఆదేశించారు. ట్రాక్ దగ్గర మరియు స్టేషన్‌లో పనిచేసేటప్పుడు భద్రతా ప్రమాణాలను పాటించాలని సిబ్బంది మరియు కాంట్రాక్ట్ కార్మికులకు సూచించాలని ఆయన డిఆర్ఎంలను ఆదేశించారు. జోన్‌వ్యాప్తంగా ఉన్న ఫుట్ ఓవర్ బ్రిడ్జిలకు (ఎఫ్ఓబి) సంబంధించిన భద్రతా సమస్యలపై కూడా ఆయన చర్చించారు . ఎఫ్ఓబిలను క్రమం తప్పకుండా తనిఖీ చేయాలని మరియు ఏవైనా లోపాలు కనిపిస్తే వాటిని వెంటనే సరిచేయాలని అధికారులను ఆదేశించారు.తదుపరి జనరల్ మేనేజర్ అగ్నిమాపక భద్రతా చర్యలు, ట్రాక్ భద్రత, విద్యుత్ మరియు సిగ్నలింగ్ అంశాలు మొదలైన వాటిని సమీక్షించారు. పొగమంచు భద్రతా పరికరాల లభ్యతపై కూడా చర్చించారు. భద్రతా పరికరాలు తగినంత నిల్వ ఉండేలా చూసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు.



## బసవ తారకనగర్ గుడిసె వాసుల కీ అండగా సి.పి.ఐ.ఎం పార్టీ

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : శేరిలింగంపల్లి మండలం బసవతారక నగర్ గుడిసె వాసుల ప్రాంతాన్ని మంగళ వారం రోజు సిపిఐఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ సందర్శించారు. కూల్చి వేతలు జరిగిన ప్రాంతంలో పర్యటనచేశారు.గుడిసె వాసులతో కలిసి మాట్లాడారు. కొంతమంది ప్రైవేట్ వ్యక్తులు ఈ భూమి మాది అని కోర్టులో గెలిచామంటూ పేదల గుడిసెల్ని కూల్చియడం దుర్మార్గమని అన్నారు. ఎన్నో సంవత్సరాల నుండి ఇక్కడే నివాసం ఉంటున్న పేదలని అర్ధాంతరంగా ఖాళీ చేయించడం అన్యాయం అని అన్నారు. కొంతమంది బ్రోకర్లు డబ్బు ఆశ చూపి పేదల భూములు లాక్కోవాలని చూస్తున్నారని మండిపడ్డారు. పేదలకు కమ్యూనిస్టు పార్టీ అండగా ఉంటుందని ఎవరు కూడా భయపడాల్సిన పని లేదని అన్నారు. గుడిసెలు కూల్చిన వారిపై క్రిమినల్ కేసులు పెట్టాలని డిమాండ్ చేశారు. కలెక్టర్, రెవెన్యూ మంత్రి , ముఖ్యమంత్రి లా తో ఈ విషయంపై మాట్లాడుతానని అన్నారు .పేదలు ఇక్కడ నివాసం ఖాళీ చేయకుండా ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా భయపడకుండా గుడిసె ప్రాంతంలోనే నివాసం ఏర్పరుచుకోవాలని పిలుపునిచ్చారు ..ఈ కార్యక్రమంలో సిపిఎం రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పి.యాదయ్య, శేర్లింగంపల్లి జోన్ కార్యదర్శి సి.శోభన్ నాయకులు డి. జగదీష్, కె.కృష్ణ , కె.శ్రీనివాస్ ,వరుణ్, అతిక్ అహ్మద్, కృప,జంగయ్య తదితరులు పాల్గొన్నారు.



## మాజీ సీఎం దివంగత వైఎస్ ఆర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న నగర డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి

సికింద్రాబాద్, వార్త మిర్రర్ జూలై 8... దివంగత మహానేత డా. వైఎస్ రాజశేఖర రెడ్డి 76వ జయంతి సందర్భంగా, గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి పంజాగుట్ట చౌరస్తాలోని వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా డిప్యూటీ మోతే శ్రీలత శోభన్ రెడ్డి మేయర్ మాట్లాడుతూ "వైఎస్సార్ ప్రజల మనసుల్లో చెరిగిపోని ముద్ర వేశారు. ఆయన పాలనలో సామాన్యులకు అందించిన సంక్షేమ పథకాలు ప్రజల జీవితాల్లో మార్పు తీసుకువచ్చాయని తెలిపారు.



## బెల్టు షాపులు తొలగించాలని, మాజీ కౌన్సిలర్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు వినతి పత్రం

మిర్యాలగూడ, జూలై 8:- (వార్త మిర్రర్) నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలోని 48వ వార్డు సీతారాంపురం లో మందు బాబుల వల్ల ప్రజలు ముఖ్యంగా మహిళలు, వృద్ధులు ఇబ్బందులకు గురవుతున్నారని ఆ వాడలో 3 బెల్టు షాపులు తొలగించాలని కాంగ్రెస్ మాజీ కౌన్సిలర్ పందిరి అనిత ఆధ్వర్యంలో మహిళలు మంగళవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ కు ఫిర్యాదు చేశారు. ఇళ్ల వద్దే మూత్ర విసర్జన చేస్తున్నారని ఆరోపించారు. అర్ధరాత్రి మందుబాబులు మహిళలతో అసభ్యంగా ప్రవర్తిస్తున్నారని, దుర్భశలాడుతున్నారని పేర్కొన్నారు. కొంతమంది అర్ధరాత్రి కొన్ని ఇళ్ల వద్ద వచ్చి డోర్ కొట్టి బెల్టు షాపులు ఎక్కడున్నాయని అడుగుతున్నారని తెలిపారు. బెల్టు షాపులను వెంటనే తొలగించి భయాందోళనకు గురవుతున్న మహిళలకు రక్షణ కల్పించాలని కోరారు. అదేవిధంగా ఏక్సైజ్ సర్కిల్ కార్యాలయంలో ఇన్స్పెక్టర్ కు ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో జి.నాగమణి, ఎం.శోభారాణి, సయ్యద్ సైదా, బి. శ్యాంసుందర్, వెంకన్న, నాగరాజు, విజయ్ కుమార్, రేణుక, మంగమ్మ? సాదిక్ తదితరులున్నారు.



## మహేశ్వరంలో ఘనంగా డా" వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి

### మహేశ్వరం మండలం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆవుల యాదయ్య

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి .... జూలై 8 ... ప్రజా సేవకు తమ రాజకీయ జీవితాన్ని అంకితం చేసి నిస్వార్థ నిఖర్సైన నేత డా" వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని మహేశ్వరం మండలం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆవుల యాదయ్య కొనియాడారు. మహేశ్వరం నియోజకవర్గం నాగారం గ్రామపంచాయతీ చిత్రలేఅవుట్ లోని వైఎస్ రాజశేఖర్ రెడ్డి 76 జయంతి సందర్భంగా విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా ఆవుల యాదయ్య మాట్లాడుతూఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని తిరిగి అధికారంలోకి తీసుకొనిరావడానికి మండు వేసవిని కూడా లెక్క చేయకుండా రాష్ట్రమంతా పాదయాత్ర చేసి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి రావడానికి నిరంతరం కృషి చేసిన మహానుభావుడు దివంగత ముఖ్యమంత్రి వై. ఎస్. రాజశేఖర్ రెడ్డి పేరు స్పురణకు రాగానే ముందుగా అందరికి గుర్తుకు వచ్చేది అయన పంచె కట్టనీ,తెలుగు సంప్రదాయం ఉట్టి పాడేలా ఆయనకు ఎక్కడలేని గౌరవం, అభిమానం. రాజకీయాల్లోకి అడుగు పెట్టినప్పటి నుంచి కూడా అయన పంచె కట్టును తన డ్రెస్ కోడ్ గా మార్చుకున్నారనీ అన్నారు. పేద ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు పాటు పడ్డారనీ ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మహేశ్వరం మండలం సోషల్ మీడియా అధ్యాక్షులు ఎర్ర నవీన్ కుమార్ డబ్బుగూడ గ్రామ శాఖ అధ్యక్షులు, బొర్రా దయాకర్, మాణిక్యమగూడ ఇంద్రమ్మ కమిటీ అధ్యక్షులు బొడ్డుమని దావీదు,కమ్మరి యాదయ్య, తదితరులు పాల్గొన్నారు




## పెండింగ్ ఫీజు రీయంబర్స్ మెంట్స్ స్కాలర్ షిప్స్ విడుదల చేయాలి

### 18 నెలల నుంచి పట్టించుకోకుండా వ్యవరించడం సరైనది కాదు

### ఫీజుల విడుదల కోసం రాష్ట్ర వ్యాప్త ఉద్యమం

### ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు బుడిగ వెంకటేష్

దేవరకొండ జూలై 08 వార్త మిర్రర్ : తెలంగాణ రాష్ట్రంలో గత ఆరేళ్ల నుండి పెండింగ్ ఉన్న 8400 కోట్ల కు పైగా ఫీజు రీయంబర్స్ మెంట్స్,స్కాలర్ షిప్స్ విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ దేవరకొండ పట్టణ కేంద్రంలో 800 మంది విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించి ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నల్గొండ జిల్లా ఉపాధ్యక్షులు బుడిగ వెంకటేష్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లడుతూ.....రాష్ట్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్నటువంటి విద్యార్థులు,ప్రైవేటు విద్యా సంస్థల యాజమాన్యాలు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఏదుర్కోంటున్నారని.వడ్డీలు తెచ్చి మేం విద్యాసంస్థలను నడపలేము అని పరీక్షలు బాయ్ కాట్ చేశారని ఇంకోపక్క విద్యార్థులు నుండి పెండింగ్ ఫీజులను కొన్ని కాలేజీ లు బలవంతపు వసూళ్లు చేస్తున్నారు.అయినా ప్రభుత్వం స్పందించడం లేదు.కాంగ్రెస్ గత పాలకుల నిర్లక్ష్యంను విమర్శించి వారు అధికారంలోకి వస్తే ఫీజు రీయంబర్స్ మెంట్స్ పథకం కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుని వచ్చిందని ఈ పథకాన్ని మరింత పటిష్టమైన పథకంగా రూపోందించి బకాయిలు ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత బకాయిలు విడుదల చేయకుండా నిర్లక్ష్యం చేస్తుందని అన్నారు.ప్రస్తుతం రాష్ట్రంలో 13లక్షల మంది విద్యార్థులు బడుగు బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులు పై చదువులకు వెళ్ళాలంటే సర్టిఫికేట్స్ కోసం కాలేజీలు చుట్టూ తిరుగుతూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కోన్ని కళాశాలలు ముక్కు పిండి మరి ఫీజులు వసూళ్లు చేస్తున్నారని అన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఫీజు బకాయిలు విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ కోరుతుందని. ఈ ఆందోళన కార్యక్రమాలకు ప్రభుత్వం స్పందించి ఫీజులను విడుదల చేయాలని లేకపోతే రాష్ట్ర వ్యాప్తంగా కోనసాగింపు ఉద్యమం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు పొట్ల రాకేష్, చిమట శివ,రామవత్ చరణ్, రామావత్ అనిల్, పార్వతం మునేష్,మాడెం రవి,శివ, మంజుల, అశ్విని, శారద, యశ్విత, ప్రమీల, కళ్యాణి, చంటి,ప్రభాస్,విక్రమ్,విష్ణు తదితర విద్యార్థులు పాల్గొన్నారు..